# GOVERNMENT DEGREE COLLEGE FOR WOMEN(A), Begumpet

# Entrepreneurship Development Cell Report

# 2016-17

**Contents** **Page No.**

1. **Entrepreneurship Orientation Programme (EOP)** **1**

## Entrepreneurship Orientation Programme (EOP)

NSIC (National Small Industries Corporation Limited) is going to conduct One day workshop on "Entrepreneurship Development" for our college final year students on **19th and 20th January 2017** in our college premises. **The program was inaugurated by Shri Madhavaram Krishna Rao, MLA, Kukatpally Constituency. Corporator Ms. Taruni also graced the occasion.**












# స్వయం ఉపాధి అంశాలపై నైపుణ్య శిక్షణ: మాధవరం

**అమీర్‌పేట, న్యూస్‌టుడే:** తన నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు స్వయం ఉపాధి అంశాలపై నైపుణ్య శిక్షణ అందించేందుకు కృషి చేస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు చిన్న తరహా పరిశ్రమలను సంప్రదించి వారి సహకారం కోరతానని చెప్పారు. విద్యార్థులు నైపుణ్య శిక్షణ పొందడానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ యూఎన్‌డీపీ సంస్థతో గురువారం ఒప్పందం కుదుర్చుకుంది. బేగంపేటలోని మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగుల కోసం వినూత్న పథకాలు అమలు చేస్తోందని, శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందని చెప్పారు. విద్యార్థులు స్వయం ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకుని వారి కాళ్ల మీద వారు నిలబడాలని కోరారు. బేగంపేట మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా॥ పి.రజని విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందజేస్తూ వారి ఉపాధికి మార్గం చూపుతున్నారని అభినందించారు. కళాశాల విద్యాభ్యాసం ముగియగానే ఏదో ఒక రంగంలో స్వయం ఉపాధి అవకాశాలను ఎంచుకోవాలని పలు సూచనలు చేశారు. బేగంపేట కార్పొరేటర్ ఉప్పల తరుణి, జీహెచ్‌ఎంసీ ఉప కమిషనర్ విజయరాజ్, టీఎస్‌కేసీ సమన్వయకర్త శ్రీదేవి తదితరులతో పాటు పలు సంస్థలు, పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాధవరం కృష్ణారావు

**రూ.కోటితో బేగంపేటలో మురుగునీటి సమస్య పరిష్కారం**

బేగంపేట డివిజన్‌లోని ప్రకాశంనగర్ పరిసర ప్రాంతాల్లో మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.కోటి కేటాయిస్తున్నట్లు మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం స్థానిక కార్పొరేటర్ ఉప్పల తరుణితో కలిసి బేగంపేట డివిజన్‌లోని ప్రకాశంనగర్ పరిసర ప్రాంతాల్లో ఎమ్మెల్యే పాదయాత్ర చేశారు. రహదారులపై మురుగు ప్రవహిస్తుండటాన్ని చూసిన ఎమ్మెల్యే అధికారులను పిలిచి చూపించారు. మంజూరు చేసే నిధులతో సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరించాలని సూచించారు. రోడ్లపైకి మురుగునీరు వదులుతున్న కొందరు భవన యజమానులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించేవారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. జలమండలి ఎండీ రాజేశ్వరరావు, అధికారులు దామోదర్‌రెడ్డి, ఉప కమిషనర్ విజయరాజ్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్, స్థానిక నాయకులు డి.వి.నరేందర్‌రావు, రఘునాథ్, సురేష్‌యాదవ్, యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నతరహా పరిశ్రమలతోనే ఉపాధి

**ఎమ్మెల్యే కృష్ణారావు**

**బేగంపేట:** చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. గురువారం బేగంపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించడానికి తెలంగాణ ఉన్నత విద్యాశాఖ యూఎన్‌డీపీతో ఒప్పందం కుదుర్చుకుంది. దానిలో భాగంగా కళాశాలలో రెండురోజుల పాటు జరిగే సదస్సును గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతరహా పరిశ్రమల యజమాన్యాన్ని సంప్రదించి అన్ని కళాశాలల్లో స్వయం ఉపాధిపై శిక్షణ ఇప్పిస్తామన్నారు. తద్వారా విద్యార్థినిలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ విజయరాజు, కార్పొరేటర్ తరుణితో పాటు టీఎస్‌కేసీ కో-ఆర్డినేటర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

**కోటి రూపాయల మంజూరు..**

కొన్ని సంవత్సరాలుగా ప్రకాశ్‌నగర్‌లోని రామలింగేశ్వర ఆలయ పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున డ్రైనేజి నీరు పొంగి ప్రవహిస్తుంది. ఇటీవల విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సివరేజ్ జీఎం దామోదర్‌రెడ్డి, వాటర్ వర్క్స్ ఎండీ రాజేశ్వర్‌రావుతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కోటి రూపాయలు మంజూరు చేయించనట్లు గురువారం ఈ ప్రాంత పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. పర్యటనలో జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ విజయ్‌రాజు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్, కార్పొరేటర్ తరుణి, నాయకులు సురేష్ యాదవ్, పాండు, శ్రీనివాస్, తాళ్ల రా జయ్య, నరేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## NSIC TRAINING PROGRAM:

Resource person from National Small Industries Corporation Limited (NSIC). Mr.Kireeti Basa have conducted the workshop on 19th and 20th January 2017 in the college in which the students were guided on how to plan and workout to startup a small scale industry. He briefly elaborated on the function and development of entrepreneurship to the students. 138 Students from B.A. and B.Com groups have attended the session the first day and 89 students from B. Sc all groups have attended the session on the second day. The students have responded well at the end of program by submitting filled in area of interest and feedback forms.